


# కన్నుల పండుగగా లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం

- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ గవర్నర్ డా.కాపా మురళీ కృష్ణ
- భారీ సంఖ్యలో హాజరైన ఖమ్మం జిల్లా ప్రముఖులు



## అధ్యక్షులుగా డా.కే.జగదీష్ బాబు ప్రమాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ న్యూరో సర్జన్‌గా ప్రఖ్యాతి గాంచిన డా.కే.జగదీష్ బాబు ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం రాత్రి ఖమ్మంలోని లయన్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కన్నుల పండువగా లయన్స్ క్లబ్ 2025-26 నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ వేడుకకు మాజీ గవర్నర్ డా.కాపా మురళీకృష్ణ, సీనియర్ లయన్ బాధ్యులు డా.రాఘవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తొలుత పతాక వందనం చేసిన అనంతరం సభాకార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాగం హేమంతరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షులు, సీనియర్ లయన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు ఆవుల అశోక్, సీవై పుల్లయ్య, ఝాన్సీ, కోలేటి నాగేశ్వరరావు, కార్పొరేటర్ దంపతులు పగడాల నాగరాజు, శ్రీవిద్య, తదితరుల ప్రముఖులు ఖమ్మంలోని ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా.కంభంపాటి నారాయణరావు, ఐఎంఏ మాజీ అధ్యక్షులు డా.బాగం కిషన్‌రావు, క్లినికల్ కార్డియాలజిస్ట్ డా. కిరణ్‌కుమార్ గుదిగొండ తదితరులు హాజరై నూతన కమిటీ అధ్యక్షులు డా.కే.జగదీష్ బాబును ఘనంగా సన్మానించారు.

వనం నాగయ్య, కెరటం న్యూస్

# కన్నుల పండుగగా...లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం



మొదటి పేజీ తరువాయి భాగం..



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

**మానవసేవలో తరిస్తున్న లయన్స్ క్లబ్..**

**డా.బీఎస్‌రావు**

ఈ సంరర్భంగా లయన్స్ క్లబ్ తాజా మాజీ అధ్యక్షులు, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. బొలికొండ శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ...1973-74లో ఖమ్మం లయన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తొలుత వరంగల్ మేజర్ క్లబ్ నుండి ఖమ్మం లయన్స్ క్లబ్‌గా విడిపోయిందన్నారు. నాటి ప్రముఖకులుగా ఉన్న డా.జయచంద్రారెడ్డి, అప్పారావు, కాళ్ల రామారావు, మల్లికార్జున స్వామి తదితరులు ఖమ్మంకు ఒక క్లబ్ ఉండాలన్న ఆశయంతో నిర్మాణం చేయించారని గుర్తు చేశారు. గత నెలలో 50 ఏండ్ల లయన్స్ క్లబ్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని డా.బీఎస్ రావు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా 50 రకాల సేవా కార్యక్రమాను నిర్వహించుకుని అందరికీ అండగా నిలిచామని అన్నారు. గత సంవత్సరం తాను అధ్యక్షునిగా బాద్యతలు తీసుకుని సీనియర్ల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని డా.బీఎస్‌రావు గుర్తు చేశారు. ప్రధానంగా ఏడాది కాలంలో రూ.15లక్షల 60వేల విలువైన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. లయన్ల్ క్లబ్ అనేది ప్రపంచంలో 8 రకాల ముఖ్యమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకుని మానవత్వం చాటుకునేలా ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. గత ఏడాది కాలంలో లయన్స్ పిలుపులో భాగంగా పర్యావరణ పరిరక్షణకు గాను రూ.10వేల విలువైన మొక్కలు నాటామన్నారు. శాశ్వత సేవా కార్యక్రమాల్లో భాగంగా రామకృష్ణ విద్యాలయాన్ని దత్తత తీసుకున్నామని, ఈ విద్యాలయంలో రూ.80వేల విలువైన బేంచీలు, విద్యార్థులకు రూ.60వేల విలువైన 52 స్టూళ్లు అందించామన్నారు. మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, వారికి యశోధ హాస్పిటల్ సహకారంతో ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించామన్నారు. వరదల సమయంలో తక్షణమే స్పందించి ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ ద్వారా అందిన రూ.2.50ల నిధులు, హైదరాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా అందిన రూ.5లక్షలు కలిపి మొత్తం రూ.7.5లక్షలను 725 కిట్ల రూపంలో మున్నేరు వరద ప్రాంతాల్లో బాధితులకు అందించి వారికి అండగా నిలిచామని డా.బీఎస్ రావు అన్నారు.

**ప్రపంచంలో అతిపెద్ద సేవా ప్రపంచం మనదే...**

**డా.కాపా మురళీకృష్ణ, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్**

ఆదివారం రాత్రి ఖమ్మంలోని లయన్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 2025-26 నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్లోబల్ యూనిక్ అవార్డు గ్రహీత, ప్రముఖ వైద్య నిపుణులు డా.కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచంలో నిత్యం కోట్ల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించే ఏకైక సేవా ప్రపంచం లయన్స్ క్లబ్ దేనని అన్నారు. ఇంతటి సేవా ప్రపంచంలోకి రావడం ఒక గొప్ప మధురానుభూతి అన్నారు. సేవ చేయాలన్న పవిత్రమైన సంకల్పం ఉన్నవారే లయన్స్ క్లబ్‌లో సభ్యులుగా చేరతారని డా.కాపా మురళీ గుర్తు చేశారు. ప్రపంచంలో సుమారు 210 దేశాల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా మానవత్వంతో కూడిన సేవ చేస్తున్న పవిత్రమైన రంగం ఇదేనని అన్నారు. ప్రభుత్వాలు చేయని విధంగా ప్రజలను అక్కున చేర్చుకుని ఆపదలో అండగా నిలిచే ఏకైక సంస్థ మనదేనని అన్నారు. తాము వైరాలో లయన్ ఐ హాస్పిటల్‌ను స్థాపించి 20వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి 1920లో నాడు హెలెన్ కిల్లర్ చేసిన విన్నపాన్ని దృష్టిలో ఉంచుకుని అంధులకు కంటి చూపును ప్రసాదిస్తున్నామని డా.మురళీ తెలిపారు. ప్రపంచంలో మూడో వంతు కంటి ఆపరేషన్లు నిర్వహించి అంధుల కండ్లల్లో వెలుగుపూలు పూయిస్తున్నామని డా.మురళి తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని తెలిపారు.

**సేవకు అంకితం అవుతాను...**

**డా.కే.జగదీష్ బాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు**

మీ అందరి సహకారంతో తాను మానవ సేవకు అంకితం అవుతానని నూతనంగా లయన్స్ క్లబ్



అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన డా.కే.జగదీష్ బాబు అన్నారు. తాను అత్యంత పేదరికం నుండి కష్టపడి ఎదిగాననీ, అమ్మానాన్న నిరుపేద కూలీలుగా పనిచేసి తనను ఇంతలా పైకెదిగేలా చేశారని గుర్తు చేశారు. న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న తనకు అమ్మానాన్న జన్మనిస్తే 2010లో మమత హాస్పిటల్ పునర్జన్మ ఇచ్చిందన్నారు. 2010లో మమత హాస్పిటల్ ఉద్యోగంలో చేరిన నాటి నుండి నాకు అండగా నిలిచిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సెక్రెటరీ మేడం, నా స్నేహితులు, ఆత్మీయులు డా.బాగం కిషన్‌రావు సహకారం మరువలేనిదని అన్నారు. మమత హాస్పిటల్‌లో తనకు అండగా



నిలిచిన బాబ్జీ, నవీన్, కిరణ్, రామసుబ్బారావు, కల్యాణ్ సహకారం మరువలేనిదని అన్నారు. నిస్వార్థమైన సేవలకు మనందరం అంకితం అవుదామని అన్నారు. మానవత్వంలో నిండిన లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం నా అదృష్టం అన్నారు. మనది సేవ కాదు పవిత్రమైన బాధ్యతగా గుర్తిద్దాం అని డా.జగదీష్ బాబు అన్నారు. గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. మనం నమ్మిన సిద్ధాం కోసం ప్రతి పనిలో ఫలించేలా చేద్దామని అన్నారు. ఇదే ఒక అవకాశం కాదు, అనేక మంది జీవితాల్లో మార్పు తీసుకొద్దామని అన్నారు. నాకు ఎంత బిజీగా ఉన్నా మనకు సమయం కేటాయిస్తానని అన్నారు. నా బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు ఎందరో తరలివచ్చి నాకు అభినందనలు తెలిపారు. విద్యా సహాయం, పేదలకు ఆరోగ్య శిభిరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిభిరాలు, మొక్కలు నాటడం, సేవా కార్యక్రమాలు నిర్వహించుకుందామని డా.జగదీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాతృమూర్తి పాదాభివందనం చేసి సన్మానించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.బి.సైదులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఇదే...**

2025-26 లయన్స్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులగా ప్రముఖ న్యూరో సర్జన్ డా.కే.జగదీష్ బాబు, సెక్రెటరీగా ఎం.దుర్గా నాగేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్‌గా గెల్లా శ్రీరామ్, ట్రెజరర్ గా నాగుబండి కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. వీరితో పాటు 108మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ప్రవేశించిన వారిని లయన్స్ క్లబ్‌కు డా.బొల్లికొండ శ్రీనివాసరావు స్పాన్సర్ చేసిన వారిలో టి.హుస్సేన్, డా.బాగం కిషన్‌రావు, డా.రమేష్ బాబు, డా.జగదీష్‌బాబు, డా.సీహెచ్ రవికుమార్ గౌడ్, డా.ఆర్.సంధ్యారాణి, డా.ఆర్. శ్రావణ్‌కుమార్, బొల్లికొండ శ్రీదేవిని తను స్పాన్సర్ చేశారు. కాగా కే. మహాలక్ష్మిని కే.విజయభాస్కర్‌రావు స్పాన్సర్ చేశారు. వంగవీటి నిహారిక, పి.విన్సెంట్ రావును వంగవీటి నవీన్ స్పాన్సర్ చేశారు. వరదబోయిన పద్మను వి.వెంకయ్య స్పాన్సర్ చేశారు. జి.నాగలతను జి.వెంకటేశ్వర్లు స్పాన్సర్ చేశారు. హెచ్ లలితను హెచ్.శ్రీరాం రావు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్లు లయన్ డా.డీపీసీ రావు, బత్తుల బసవున్నయ్య, ఏ.గోవర్దన్‌రావు, కే.మల్లి కార్జునరావు, కే.విశ్వేశ్వరరావు, కిరణ్‌కుమార్, కొల్లు కృష్ణమూర్తి, ఎం.అప్పారావు, ఎస్ఎస్‌రెడ్డి, కే.లక్ష్మీకాంతరావు, వివి సుబ్బారావు, ఏ.గోవిందరావు, బి.కిరణ్‌కుమార్, టి.శ్రీనివాసరావు, జి.జనార్ధన్‌రావు, జీఏటీ టీమ్ నుండి మెంబర్ షిప్ కో ఆర్డినేటర్ మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, లీడర్ షిప్ చైర్మన్ ఈ ఆర్ శ్రీరాం గెల్లా, సర్వీస్ కోఆర్డినేటర్ కే.విశ్వేశ్వరరావు, వి.వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.